నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 07, జనవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

## కలెక్టర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన హారిక



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం ములకలపల్లికి చెందిన కాంగ్రెస్ యువ నేత హారిక నాయుడు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం

- ప్రతిపక్షాల కలలు నిజం కానివ్వం..
- రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం
- ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కోసం స్థల సేకరణ చేయాలని ఆదేశాలు.
- బనిగండ్లపాడు ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**సూర్య బ్యూరో/ఎర్రుపాలెం మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు కాకుంటే బాగుండని ప్రతిపక్షాలు కోరుకుంటున్న కలలను నిజం కానివ్వం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చిన అధిగమించి ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని" డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం హాజరయ్యారు.

## పొంగులేటి పాలేరు క్యాంప్ కార్యాలయంలో పూజా కార్యక్రమం



## ప్రజా పాలన కార్యక్రమాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



## జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రోహిత్ రాజు



8 లో..

## త్రాగునీరు,సాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

ఖమ్మం, (సూర్య బ్యూరో)

త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఉపముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలం మామూనూరు గ్రామంలో సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని పరిశీలించారు. అనంతరం అధికారులతో మధిర నియోజకవర్గానికి త్రాగు, సాగునీటి సరఫరా, ఇందిరమ్మ డైరీ పథకాలపై సమీక్ష నిర్వహించారు.



# ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం



ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ లను పరిశీలించి దరఖాస్తుదారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా నిండలేదు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ఫెయిల్ అయ్యారని విమర్శిస్తున్నారు. ప్రజల చేత వాతలు పెట్టుకొని అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకుల మాటలు అధికారాన్ని వదిలిపెట్టకుండా ఉండలేక పోతున్నట్టు ఉన్నాయని" ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చెప్పింది చేస్తుందని, గతంలో ఇండ్ల స్థలాలు పంపిణీ చేశామని, ఇందిరమ్మ ఇండ్లు కట్టించామన్నారు. పది సంవత్సరాలు పాలన చేసిన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తామని చెప్పి ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పినట్టుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఈ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు సాయం చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, భవిష్యత్తు తరాలను తాకట్టుపెట్టి ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పుల్లోకి గత ప్రభుత్వ ఈ రాష్ట్రాన్ని నెట్టివేసిందని ధ్వజమెత్తారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బతుకులు మారుతాయని ప్రజలు కలలు కన్నారని,. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతుకొచ్చని, ఇండ్లు, ఇంటి స్థలాలు వస్తాయని ప్రజలు కన్న కలలను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కల్లలుగా మార్చిందని మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక అరాచకంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేశామని చెప్పారు. ఈ సంవత్సరపు చివరి త్రైమాసిక నిధులను కూడా ఎన్నికలకు ముందే డ్రా చేసి గత బిఆర్ఎస్ పాలకులు దోపిడీ చేశారని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించిన, రాష్ట్ర ఖజానాను ఊడ్చి వేసిన, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న వాటిని అధిగమించి ఒకటవ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఒకటో తారీకు నాడు ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని అసమర్థత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని విమర్శించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న అధిగమించి సంపద సృష్టిస్తామని, సృష్టించిన సంపదను ప్రజలకు పంచుతామని ఇదే కాంగ్రెస్ మాట, ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆచరణ అని వివరించారు. ఈ దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిన డిసెంబర్ 28 రోజున 6 గ్యారంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తాం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం సంపద సృష్టిస్తాం సృష్టించిన సంపద ప్రజలకు పంచుతాం. ఇందిరమ్మ రాజ్యంలో సృష్టించిన సంపద దోపిడీ కాకుండా ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ మాటలను విశ్వసించి ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని, ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగునంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి, అసెంబ్లీలో శాసనసభ్యులు ప్రమాణం స్వీకారం చేసిన గంటలోపే అదే ప్రాంగణంలో





మహాలక్ష్మి పథకం ప్రారంభించి తెలంగాణ సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలిపారు. అదేవిధంగా పేదలకు మెరుగైన వైద్యం అందాలని రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచామని వెల్లడించారు. ఆరు గ్యారంటీల అమలుకు కావలసిన బడ్జెట్ ప్రిపరేషన్ కోసమే ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ యువత కన్నటువంటి కలలను ఆశలను నిజం చేయడానికి స్కిల్ డెవలప్మెంట్ విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వివరించారు" కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా?లిఅన్నటు వంటి బి ఆర్ ఎస్ కు చెంపపెట్టు లాగా కరెంటు కావాలి. కాంగ్రెస్ కావాలి. అని ప్రజలు తీర్పు ఇచ్చారని" తెలిపారు. 2014 సంవత్సరానికి ముందు ఉన్న ప్రభుత్వాలు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్తు ప్లాంట్లను నిర్మాణం చేయడంతో అవి ప్రొడక్షన్ లోకి వచ్చి గత పది సంవత్సరాలుగా తెలంగాణలో కరెంటు కోతలు లేవని, అది తమ గొప్పతనమే అని గత బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భద్రాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్టును అవుట్ డెడ్ టెక్నాలజీతో నిర్మాణం చేసి తెలంగాణ ప్రజలకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం భారంగా మార్చిందని అన్నారు. దామరచర్లలో నిర్మాణం చేస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ ఇప్పటికీ ప్రారంభం కాలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన రెండు ప్రాజెక్టులు ప్రారంభం కాకుండా కరెంటును అప్పటి పాలకులు ఎక్కడి నుంచి తెచ్చి ఇచ్చారని ప్రశ్నించారు. కరెంటు పై మాయమాటలు చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. విద్యుత్తు రంగంపై 1.10 లక్షల కోట్ల రూపాయల అప్పుల భారం గత ప్రభుత్వం మోపినప్పటికీ ఆ ఇబ్బందులను అధిగమిస్తూ రాష్ట్ర ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తికి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నామని వివరించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం మనది. ప్రజలందరిది. ఈ ప్రభుత్వంలో మనందరం వాటాదారులం. రెవెన్యూ పై వచ్చే ప్రతి పైసా పెట్టుబడి పెడతాం. ఆదాయం సృష్టిస్తాం. వచ్చిన లాభాలు అందరికీ పంచడమే ఇందిరమ్మ రాజ్యం. ప్రజాపాలన లక్ష్యమని" వివరించారు. ఈ రాష్ట్రాన్ని అత్యంత ప్రగతిశీల ప్రజాస్వామిక రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తామన్నారు. మానవ వనరుల పై పెట్టుబడి పెట్టాలని ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రతి మండల కేంద్రంలో భూములను ఎంపిక చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ఇంటర్నేషనల్ స్కూల్ కు వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం తో పాటు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రపంచీకరణలో పెరిగిన పోటీ తత్వానికి అనుగుణంగా తెలంగాణ బిడ్డలు కూడా ఈ పోటీలో నిలబడే విధంగా తీర్చిదిద్దే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో శిథిలావస్థకు చేరిన కళాశాల నిర్మాణానికి, గ్రామంలో రెండు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం నిధులను మంజూరు చేస్తామని వెల్లడించారు.

గ్రామంలో ఉన్న పీహెచ్ సి ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దడానికి కావలసిన సౌకర్యాలు, వైద్య ఆరోగ్య సిబ్బందిని నియామకం చేస్తామని చెప్పారు. మధిర నియోజకవర్గం ప్రజలు కోరుకున్నట్టుగానే ఈ రాష్ట్ర అభివృద్ధి, ప్రయోజనాలు కాపాడడం కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు.

**డిప్యూటీ సీఎం కు ఘన స్వాగతం**

బనిగండ్లపాడు ప్రజా పాలన కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ గౌతం, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి, తదితర నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కేరళ రాష్ట్రానికి చెందిన కథాకళి కళాకారులు మేల తాళాలు, వాయిద్యాలతో వెల్కమ్ చెప్పడం విశేషం. గ్రామంలోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయం శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధి దేవాలయంలో భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలు చేశారు అక్కడినుంచి ర్యాలీగా ప్రజాపాలన కార్యక్రమానికి ప్రత్యేక వాహనంలో వస్తూ మార్గమధ్యంలో ఉన్న అమరజీవి శీలం సిద్ధారెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మామునూరు పేట చెరువు వద్ద వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తాగునీటి పథకాన్ని కలెక్టర్ గౌతమ్, సీపీ సునీల్ దత్ లతో పరిశీలించారు. పెట చెరువు వద్ద ఏర్పాటు చేసిన సభలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పూల మాలల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, ఎంపీపీ దేవరకొండ శిరీష, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, జిల్లా నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, యరమల పూర్ణచంద్ర రెడ్డి, డాన్ అనుమోలు వెంకట కృష్ణారావు, వేజెండ్ల సాయికుమార్, మండల నాయకులు మల్లెల లక్ష్మణరావు, నన్నపనేని రామారావు, కడియం శ్రీనివాసరావు, తల్లపరెడ్డి నాగిరెడ్డి, రాజీవ్ గాంధీ, ఎస్ కే జానీ భాష,యన్నం పిచ్చిరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, ఇస్మాయిల్, కంచర్ల వెంకట నరసయ్య, కూరపాట్టి రమేష్, వేమిరెడ్డి త్రివేణి, శీలం ఉమామహేశ్వరి, బాబురావు దేవరకొండ శ్రీనివాసరావు,సముద్రాల పురుషోత్తం, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పొంగులేటి పాలేరు క్యాంప్ కార్యాలయంలో పూజా కార్యక్రమం

**సూర్య బ్యూరో/కూసుమంచి మేజర్ న్యూస్....**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ప్రభుత్వం అధికారికంగా కేటాయించిన కూసుమంచిలోని పాలేరు నియోజక వర్గ క్యాంప్ కార్యాలయ ప్రవేశ పూజలు శనివారం జరిగాయి. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ముఖ్య నాయకులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అంతా విజయవంతం కావాలని ఈ సందర్భంగా వారు మొక్కుకున్నారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కార్యాలయంలోకి ప్రవేశించారు. మంత్రి పొంగులేటి నేతృత్వంలో ప్రజలందరికీ సుపరిపాలన అందించేలా.. ఈ కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. పాలేరు నియోజక వర్గంతో పాటు ఇతర నియోజక వర్గాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి , చావా శివ రామకృష్ణ, నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, తిరుమలాయపాలెం ఎంపీపీ బోడ మంగీలాల్, కూసుమంచి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది వీరా రెడ్డి, బైరు హరినాథ్ బాబు, సర్పంచ్ లు గోనె భుజంగ రెడ్డి, శివా రెడ్డి, కె.వి. చారి, మద్ది కిషోర్ రెడ్డి , అజ్మీరా అశోక్ నాయక్ , కొప్పుల చంద్ర శేఖర్, సుదాగని ఉపేందర్, మాజీ ఎంపీపీలు రామసహాయం వెంకటరెడ్డి, జూకూరి గోపాల్ రావు, కొంగర జ్యోతిర్మయి, ఉమ్మినేని కృష్ణ, యడవల్లి ముత్తయ్య, బజ్జూరి వెంకట్ రెడ్డి, హఫీజుద్దీన్, యడవల్లి రాంరెడ్డి , బారి వీరభద్రం, మదాసు ఉపేందర్, ఇందుర్తి వెంకట్ రెడ్డి , లెనిన్ , సర్పంచ్ ఖాదర్ బాబా, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవింద రావు, శాఖమూరి రమేష్, కుక్కల హనుమంత రావు, వెన్నపూసల సీతా రాములు, మామిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు,సాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో త్రాగు, సాగు నీటి సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. నియోజకవర్గంలో 5 మండలాలలో 131 గ్రామాలు, 147 ఆవాసాలు, ఒక మునిసిపాలిటీ ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 242935, పట్టణ ప్రాంతంలో 29117 మంది జనాభా వున్నారన్నారు. ముదిగొండ మండలానికి జీళ్ళచేరువు డబ్ల్యుటిపి నుండి, చింతకాని, బోనకల్, మధిర, ఎర్రుపాలెం మండలాలు, మధిర మునిసిపాలిటీ లకు ముక్రీ హిల్స్ డబ్ల్యుటిపి నుండి త్రాగునీటి వసరఫరా జరుగుతుందన్నారు. డబ్ల్యుటిపి లు పూర్తి స్థాయిలో వినియోగించి నీటి సరఫరా కు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. రోడ్ల మరమ్మత్తులు, గ్యాస్ లైన్ ఇతర పనుల్లో ధ్వంసం అయిన పైప్ లైన్ ల మరమ్మతులు చేయాలన్నారు. నీటి సరఫరా తక్కువ వున్న ఆవాసాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సమస్య పరిష్కారం చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నియోజకవర్గ సాగుభూమికి నీటి సరఫరాపై దృష్టి పెట్టాలన్నారు. ఎన్ఎస్పి కెనాల్ సోర్స్ కు లింక్ అక్రమంగా ఉపయోగిస్తే నీటి సమస్య ఉండదన్నారు. కట్టలేరు కుడి, ఎడమ కెనాల్ మిగులు పనులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జాలిముడి ప్రాజెక్ట్ పనులు పూర్తిచేయలేదని, నిర్వహణ చేయడం లేదని ఆయన అన్నారు. ఇంకనూ చెల్లించాల్సిన బిల్లులు ఉంటే నిలుపుదల చేయాలన్నారు. ఇందిరమ్మ డైరీ పథకానికి కార్యాచరణ చేయాలన్నారు. 58 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఉన్నట్లు, ప్రతి ఒక్కరికి 2 పాడి గేదెలు అందించి, వాటికి పశుగ్రాసం, మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తే, మహిళలు ఆర్థికంగా ఎడగడమే కాక, డెయిరీ పరిశ్రమ రూపుదిద్దుకుంటుందని అన్నారు. పశుగ్రాసం సరఫరా, మార్కెటింగ్ తదితరాలతో యువతకు ఉపాధి కలుగుతుందని ఆయన తెలిపారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రణాళిక చేసి, కార్యరూపం తేవాలన్నారు.

సమీక్ష లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, త్రాగు నీటి సరఫరాలో సమస్యలు అధిగమిస్తామని, అన్ని ఆవాసాలకు త్రాగునీరు అందిస్తామని అన్నారు. ఇందిరమ్మ డైరీపై సంబంధిత శాఖలు, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ చేస్తామన్నారు. అనంతరం పేట చెరువును పరిశీలించారు.

ఈ సమీక్షలో సిపి సునీల్ దత్, మిషన్ భగీరథ సిఇ కె. శ్రీనివాస్, ఎస్ఇ సదాశివ కుమార్, ఇరిగేషన్ ఎస్ఇ ఆనంద్ కుమార్, ఇఇ రామకృష్ణ, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, డిఆర్డీవో విద్యాచందన, ఎర్రుపాలెం ఎంపిపి శిరీష, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సూర్య బ్యూరో/మధిర ( మేజర్ న్యూస్)

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, మధిర మండలం సిరిపురం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన సభను సిపి సునీల్ దత్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్థులతో దరఖాస్తులు ఎన్ని రోజుల ముందు, ఎక్కడ అందజేసింది, ఏ ఏ పథకాల కొరకు దరఖాస్తు చేసింది అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల్లో పొందుపర్చింది ప్రజాపాలన పోర్టల్ లో నమోదు చేసి, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అమలుకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ఉపాది కల్పించటమే ఎం.ఎస్.ఎం.ఈ లక్ష్యం

**- నిరుద్యోగ యువత,మహిళలకు గ్రూపు రుణాలు**

**- రాష్ట్ర వైస్ చైర్మన్ పెద్దింటి సూర్యనారాయణమూర్తి**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత మహిళలకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా ఎం.ఎస్.ఎం.ఈ (పి.సి.ఐ) పనిచేస్తుందని తెలిపారు ఎం.ఎస్.ఎం.ఈ రాష్ట్ర వైస్ చైర్మన్ పెద్దింటి సూర్యనారాయణమూర్తి. శనివారం పట్టణంలోని చెర్రీస్ రెస్టారెంట్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మండల పరిదిలోని గంగారం గ్రామంలో విశ్వ హరిహరపీఠం స్థాపించిన తాను గత 20 సంవత్సరాలుగా ఆధ్యాత్మికంగా ప్రజలకు తెలుసునని, తన సేవలను గుర్తించిన ఎం.ఎస్.ఎం.ఈ ప్రమోషన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ బి.వేణుగోపాల్ ఆహ్వానం మేరకు ప్రజలకు మరింత సేవ చేయాలనే సంకల్పంతో ఎం.ఎస్.ఎం.ఈ (పి.సి.ఐ) రాష్ట్ర వైస్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగిందన్నారు. లఘు, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ కేంద్రమంత్రి నుండి తమకు సహాయ సహకారం అందుతుందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన మేక్ ఇన్ ఇండియా, మెడిన్ ఇండియా పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న యువతకు ఉపాధి కల్పించడం కోసం ఈ ఎం.ఎస్.ఎం.ఈ పని చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో ఎం ఎస్ ఎం ఈ పని చేస్తుందని, త్వరలోనే మిగిలిన రాష్ట్రాల్లో కూడా కార్యకలాపాలు నిర్వహించడానికి సన్నహక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.



గ్రామీణ ప్రాంతాలలోని యువత, మహిళలను ఉపాధి కల్పన రంగంలోకి తీసుకొచ్చి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడమే తమ లక్ష్యమన్నారు. ఎంఎస్ ఎం ఈ ద్వారా ఐదుగురిని కలిపి ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి, వారికి ఏ రంగంలో ఉత్సాహం ఉంటే ఆ రంగంలో శిక్షణనిచ్చి,మిషనరీ,ముడి సరుకు అందించటం జరుగుతుందని,వారు ఉత్పత్తి చేసిన వస్తు వును వారు స్వయంగా మార్కెటింగ్ చేసుకోవ చ్చని,అలా కాకుంటే తామే ఆ వస్తువును కొనుగోలు చేస్తామన్నారు.ఎం.ఎస్.ఎం.ఈ పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలైన రిలయన్స్,డి మార్ట్ తదితర 200 సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సుమారు 1500 రకాల వ్యాపారాలను ఎం.ఎస్.ఎం.ఈ ప్రోత్సహిస్తుందని,ఆర్.బి.ఐ గైడ్ లైన్స్ ప్రకారం తాము పని చేస్తామన్నారు.బ్యాంకు ద్వారా ఋణాలు ఇచ్చే వారికి ఎం.ఎస్.ఎం.ఈ ష్యూరిటీ ఇస్తుందన్నారు. ఋణం పొందిన అనంతరం ఈ.ఎం.ఐ పద్ధతిలో తిరిగి కట్టాల్సి ఉంటుందన్నారు.ఇందులో జిల్లా డైరెక్టర్,36 మంది కోర్ కమిటీ సభ్యులుంటారని,తెలంగాణలోని 33 జిల్లాలో కార్యక్రమాలు ప్రారంభమైనాయని,యువతకు శిక్షణ అనంతరం సర్టిఫికెట్ లు అందిస్తామన్నారు.యువత,నిరుద్యోగులు, మహిళను అభివృద్ధి వైపు నడిపించటమే ఎం.ఎస్.ఎం.ఈ ధ్యేయమన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ వైస్ చైర్మన్ సీమకుర్తి హరీష్ పాల్గొన్నారు.

## వేపకుంట్ల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం ముగింపు



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి 6 పాలెం మండలం వేంకుంట్ల గ్రామపంచాయతీ నందు నేడు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమమునకు గ్రామ ప్రజలందరూ తరలివచ్చి తమకు అర్హత కలిగిన ఆరు గ్యారంటీ పథకాలైన ఇల్లు, పెన్షన్లు, రైతు భరోసా రుణాలు, గ్యాస్ సబ్సిడీలు, ఒంటరి మహిళ మరియు వికలాంగు పెన్షన్లకు దరఖాస్తులు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బండి నాగేశ్వరరావు, అరివికట్ల సుధీర్, విప్పర్ల రామయ్య, చల్లగుండ్ల శ్రీనివాసరావు, గుర్రం రవీంద్ర రావు, అరవికట్ల ప్రేమ్ కుమార్, నాగేంద్ర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## యం. యస్. యం. ఈ (పి. సి ఐ ) క్యాలండర్ ఆవిష్కరణ

**-పెద్దింటి మూర్తికి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని అభినందనలు**

**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**



యం. యస్. యం. ఈ ప్రోమోషనల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 2024 క్యాలండర్‌ను అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని ఆవిష్కరించారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం విశ్వ హరి హర పీఠం నిర్వాహకులు, యం. యస్. యం. ఈ (పి. సి. ఐ ) తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ పెద్దింటి సూర్య నారాయణ మూర్తి శుక్రవారం రాత్రి మధిర లోని మల్లు నందిని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ గా పెద్దింటి సూర్య నారాయణ మూర్తి కి నామినేటెడ్ పదవి దక్కడంతో అభినందనలు తెలిపారు. అనంతరం యం. యస్. యం. ఈ (పి. సి ఐ ) 2024 నూతన సంవత్సర క్యాలండర్ ను మల్లు నందిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డిప్యూటీ వైస్ చైర్మన్ హరీష్ పాల్గొన్నారు.

## దుర్గ విరించి హాస్పిటల్‌లో మెగా ఉచిత హెల్త్ క్యాంపు



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 6 రఘునాథపాలెం మండలం దుర్గ విరించి హాస్పిటల్ లో గత మూడు సంవత్సరాలుగా ఖమ్మం జిల్లా పేద మరియు మధ్య తరగతి కుటుంబాల ప్రజలకు ఉచితంగా వైద్యం శిబిరం నిర్వహించారు గుండెకు సంబంధించిన పరీక్షలు అయిన 2డి యకో ఇసిజి బిపి షుగర్ లెవెల్స్ కొలెస్ట్రాల్ ఇతర పరిక్షలు చేశాము డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు షుగర్ లెవెల్స్ కొలెస్ట్రాల్ లెవెల్స్ గుండెకు సంబంధించిన బిపి పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని ఆరోగ్య అవగాహన పెంచుకోవాలని భవిష్యత్తులో జీవించుటకు ఆరోగ్యంగా ఉండటానికి అవగహణ ఉండాలని అన్నారు క్రమ తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రణయ్ యంయస్ డాక్టర్ సాగర్ యండి డాక్టర్ చరణ్ క్రిటికల్ కేర్ మేనేజ్మెంట్ వి. క్రాంతికిరణ్ హాస్పిటల్ సిబ్బంది వెంకటారావు కరుణాకర్ నాగేశ్వరరావు వెంకట్ కొండా ప్రవీణ్ శివ గోపి మౌనిక ఉమా సౌజన్య కళ్యాణి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి వెంకటరామారావు ప్రథమ వర్ధంతి

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**



ముదిగొండ మండలం కట్టకూరు గ్రామంలో శెట్టిపల్లి వెంకటరామారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోటరాంబాబు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు దేవరపల్లి అనంత రెడ్డి, ఉమ్మినేని కృష్ణ, కొమ్ము ఉపేంద్ర, గాలి నాగరాజు, రాంప్రసాద్, ఎస్డి,రఫీ, జిల్లా శ్రీను, ఉదయ్ కుమార్, కొత్తపల్లి రమేష్, బొర్రా వెంకన్న, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎంప్లాయిస్ డైరీని ఆవిష్కరించిన ఎస్.టి.ఓ

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతనంగా ముద్రించిన 2024 డైరీని సత్తుపల్లి ఉప కోశాధికారి సునీల్ శనివారం ఆవిష్కరించారు .పట్టణంలోని జవహర్ నగర్ లో గల సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన ఎస్.టి.ఓ సునీల్ డైరీ, క్యాలండర్లను ఆవిష్కరించారు. అన ంతరం ఆయన మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వి.చెంచిరెడ్డి, యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్,నాయకులు బూరుగు దాసు, జి.కృష్ణయ్య, ప్రకాశరావు, అద్దంకి వెంకటరత్నం, మధుసూదన రాజు, ఎస్.టి.ఓ కార్యాలయ ఉద్యోగి సంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం జిల్లా 2024 క్యాలెండర్ను ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కామే పల్లి లో హెచ్ఎం శైల కు మారిచే ఆవిష్కరించబడినది. సందర్భం గా టీఎస్ యుటిఎఫ్ కామే పల్లి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లను కాపాడుకోవాలని, ప్రభుత్వ విద్యా రంగాన్ని పటిష్ట పరచుకొని పేద విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు లభించేలా కృషి చేయాలని, 2024 సంవత్సరం లోనైనా ప్రమోషన్, బదిలీ లు చేపట్టి ఉపాధ్యాయులమనోభావాలు గౌరవించాలని కోరారు.కార్యక్రమంలో J.వెంకటేష్, N.శ్రీనివాస్,CH.వెంకన్న విజయశ్రీ,ప్రఫుల్ల పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చే క్యాలెండర్ ఆవిష్కరణ

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పి ఆర్ టి యు ఎల్లప్పుడూ ముందు ఉంటుందని ఇల్లెందు శాసన సభ్యులు కోరం కనకయ్య పేర్కొన్నారు శనివారం కామేపల్లి లో పిఆర్టియు వాల్ క్యాలెండర్లు, టేబుల్ క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరిస్తున్న సందర్భంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద సంఘంగా ఉంటూ ఉద్యోగుల, ఉపాధ్యాయుల, విశ్రాంత ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా రాబోయే కాలంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుటలో తన వంతు సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి రాములు నాయకులు ఎస్ నాగిరెడ్డి, టి వెంకన్న ,ఎం రాములు, డి శశికళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ముగింపు

## -తహసిల్దార్ లూధర్ విల్సన్



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి 6 రఘునాథపాలెం మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నేడు శనివారంతో ముగుస్తుందని మండల తహసిల్దార్ లూధర్ విల్సన్ తెలిపారు గత నెల 28వ తారీకు నుండి ప్రజల నుండి దరఖాస్తుల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు మధ్యలో రెండు రోజుల సెలవుల అనంతరం ఆరో తారీకు వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రజా పాలన దరఖాస్తులు ముగిసినవి

# శర వేగంగా సాగుతున్న ఆన్లైన్ నమోదు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలం లోని ప్రజాపాలన గ్రామ సభల ద్వారా అం దిన దరఖాస్తులను మండల అధి కార యంత్రాంగం ఆన్లైన్ నమోదు ప్రక్రియ ను ప్రారం భించారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీల నుంచి దాదాపు 22 వేల దరఖాస్తులు అందాయి. వాటిని డేటా ఎంట్రీ ఆపరేటర్ల కు ప్రత్యేక శిక్షణ ఇచ్చి... నమోదు ప్రక్రియ ను చేపట్టారు. మండల పరి షత్ కార్యాలయం, ఐకేపీ కార్యాలయం లో మొత్తం 32 మంది కంప్యూటర్ ఆపరేటర్లు తో ఎంట్రీ చేయిస్తున్నారు. నమోదు పక్రియ ను మండల స్పెషల్ ఆఫీసర్. ఉద్యానవన శాఖ జిల్లా అధికారి రమణ, ఎంపీడీఓ కె.జమలారెడ్డి లు పర్యవేక్షణ చేపట్టారు. ఈ సంద ర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడారు.... ఈ నెల 12 లోపు డేటా ఎం ట్రీ పనులను నూరు శాతం పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు. తప్పి దాలు -జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# పరిశ సితారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**

ముదిగొండ గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ విలేకరి ఉప్పు కోటేశ్వరరావు అనారో గ్యానికి గురై చికిత్స పొందు తున్నారు. పరిశ సితారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య (విశ్రాంతి ఉపాధ్యాయులు) కోటేశ్వరరావు నివాసాన్ని శనివారం సందర్శించి ఆయనను పరామర్శించి చెక్ రూపేనా రూ.15 వేలు ఆర్థిక సాయం అందించే సహ హృదయాన్ని చాటుకున్నారు. పరిశ పుల్లయ్య తన సతీమణి సితారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురుకు చేయూతగా నిలిచారు. తనకు ఆర్థిక సాయం చేసిన పుల్లయ్యకు కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కందిమల్ల వీరస్వామి, కోశాధికారి నూకల వెంకటరమణ, గౌరవ సలహాదారులు పుచ్చకాయల అచ్యుతరావు, వనం కృష్ణకాంత్ పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు 20 వరకు పొడిగింపు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



2024-25 విద్యా సంవత్సరంకు 5వ తరగతి లో చదువుటకు గురుకుల పాఠశాల ప్రవేశం కొరకు దరఖాస్తు లు చేసుకోవటానికి ఈ నెల 20 వరకు గడువు పెంచినట్లు నేలకొండపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఈ. ప్రమీల కోరారు.స్థానిక గురుకుల బాలికల పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు...ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగల విద్యార్థులకు దరఖాస్తులను ఈ నెల 6 తో గడువు ఉంచారు. దీని చాలా మంది విద్యార్థులకు అవకాశం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యార్థులకు,మరో అవకాశం ను కల్పించారు. ఈ నెల 20 ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.వీరికి ఫిబ్రవరి 11 న ప్రవేశ పరీక్ష -నిర్వహించనున్నట్లు తెలిపారు.4 వ తరగతి (2023-24) విద్యా సంవత్సరం తో చదువుతును బాలురు. బాలికలు ఈ అవకాశం ను వినియోగించు కోవాలని ఆమె కోరారు. విద్యార్థులు http:/ /tgcet.cgg.gov.in సమాచారం నింపి 100 రూపాయల రుసుము చెల్లించి ఆన్లైన్లో చూసు కోవాలని సూచించారు. కావున విద్యార్థులు ఈ సదవ కాశమును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల కమిటి ఆధ్వ ర్యంలో శనివారం మండల విద్యాశాఖాధికారి బీ.రాములు క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..క్యాలెండర్ ప్రతీ ఒక్కరికి ఉపయోగపడే విధంగా రూపొందించారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని సూచించారు. కార్పోరేట్ స్థాయిలో విద్యనందించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎస్.కె.నవాబ్సాహెబ్, ప్రధాన కార్యదర్శి గోవిందరావు, టి.గురవయ్య, శ్రీనివాసరావు, ఆజయ్. కోటేశ్వరరావు. సత్యనారాయణ,కవిత, -రాజ్యలక్ష్మి,మంగమ్మ, పార్వతి. శ్రీదేవి,ఫణి, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జీ డీ పీ పల్లెల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన శీలం కృష్ణారెడ్డి , సంఘపు రామకృష్ణ

**కల్లూరు సూర్య న్యూస్**

**జనవరి (6) :**



కల్లూరు మండల పరిధి జిడిపి పల్లి గ్రామంలో శనివారం ప్రజాపాలన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం కృష్ణారెడ్డి, సంగపు ,రామకృష్ణుడు ఘనంగా ప్రారంభించారు. అనంతరం వారు ఇరువురు మీడియాతో మాట్లాడుతూ, ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అమలు చేసి చూపిస్తారని, వారు తెలిపారు. గత బిఆర్ఎస్ పార్టీలో జరిగని అభివృద్ధి కాంగ్రెస్ పార్టీలో జరుగుతుందని ,అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ అని వారు వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు .అందులో భాగంగా గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమానికి పార్టీలకి అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొని తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని, వారు తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమానికి భారీ స్పందన వచ్చిందని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టి పూర్తిగా నెలకాకముందే ఆరు గ్యారెంటీ పథకాలలో రెండు అమలు చేశారని ఆ రెండు పథకాలు కూడా పూర్తిస్థాయిలో విజయవంతమైనవని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ ఈవో కృష్ణరావు జిడిపి పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం కృష్ణారెడ్డి, సంఘపు రామకృష్ణ, ఐలూరి సత్యనారాయణరెడ్డి, కర్నాటి కనకరెడ్డి, వార్డు సభ్యులు బానోత్ బద్రు, అజ్మీర చిన్న కృష్ణ , మాజీ మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు జరుగు భాస్కరరావు, గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాపటపల్లి గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తులు వెల్లువెత్తాయి

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



జనవరి 6 రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రజాపాలన కార్య క్రమం శనివారం పాపటపల్లి గ్రామంలో రైతు వేదిక నందు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక్రమం నిర్వహించగా ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నిరుపేదల ఆర్థిక ఎదుగుదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని అర్హులైన అందరికీ లభిస్తుందని అన్నారు.ఆరుగారంటేలు గురించి వివరిస్తూ మండల తహసిల్దార్ లూధర్ విల్సన్ ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటరమణ, శివకృష్ణ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్, భాస్కరరావు మండల అగ్రికల్చర్ ఆఫీసర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, దుప్పటి నగేష్, బోయినపల్లి లక్ష్మణ్ గౌడ్, తగరం రవీంద్ర, ఐఎన్టియుసి మండల అధ్యక్షుడు ఆరెంపుల వెంకటేశ్వర్లు, కొండపర్తి నాగేశ్వరరావు, భాష, కాముని నాగేశ్వరరావు, లక్ష్మణ్ చౌదరి, ప్రసాద్, సర్పంచ్ ముత్తమ్మ ,ఉపసర్పంచ్ వెంకటనారాయణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సైదులు, మల్లికార్జున్, అంగన్ వాడి ఆశా వర్కర్లు, గ్రామ దీపికలు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

## - భార్య కాపురానికి రాలేదని మనస్థాపం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య పాల్పడ్డ విషాద ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసు కుంది. పెనుబల్లి మండలం పార్థసా రథి పురం గ్రామానికి చెందిన పేకేటి వెంకటేశ్వరరావు(30) ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు.

మృతు డికి భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. మృతుడు వెంకటేశ్వరరావుకి పాల్వంచ సీతానగరం గ్రామానికి చెందిన లక్ష్మితో ఏడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. నెలరోజుల క్రితం భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో భార్య లక్ష్మీ పుట్టింటికి వెళ్ళింది. ఈ క్రమంలో భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెంది పెళ్లినాటి దుస్తులు ధరించి శుక్రవారం ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలియజేశారు. స్థానికులు, కుటుంబ సభ్యుల సమాచారంతో ఏయస్ఐ సత్యనారాయణ ఘటన స్థలాన్ని పరిశీలించి పోస్ట్ మార్టం నిమిత్తం మృత దేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల పిర్యాదుతో ఎస్ ఐ జి. సూరజ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# పినపాక నియోజకవర్గాని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం

**- అధికారులు అంకిత భావంతో పనిచేయాలి**

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**పినపాక, సూర్య (మేజర్‌న్యూస్)** – పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి, వారి సమస్యలు పరిష్కరించడంలో అధికారులు శ్రద్ధ, అంకిత భావంతో పనిచేయాలి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పినపాక మండలంలోని పాండురంగాపురం, ఎల్చిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన, అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పినపాక నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో అత్యధిక మెజారిటీతో తనను గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనను భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు న్యాయం చేస్తానని, ప్రభుత్వ సహకారంతో పినపాక నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా అని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీనిలో భాగంగానే ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 7వ తేదీన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే ఆరు




గ్యారంటీలలో భాగమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పది లక్షల రూపాయల పెంపు ఫైలు పై తొలి సంతకం చేశారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రజాపాలన గ్రామసభలో మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, చేయుత పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బుడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను మణుగూరులోని ప్రజాభవన్ లో అందుబాటులో ఉంటానని, ప్రజలు నేరుగా వచ్చి తనను కలిసి సమస్యలు చెబితే పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. అధికారులు ఎవరైన పని చేసేందుకు లంచం అడిగితే తనకు చెప్పాలని అలాంటి అధికారులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కింది సుబ్బారెడ్డి, సర్పంచ్ లు నూపా నాగభూషణం, తోలెం కళ్యాణి, గొగ్గల నాగేశ్వరరావు, కొర్సా కృష్ణంరాజు, అగ్రికల్చర్ ఏడిఏ తాతారావు, తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏఈ విజయకృష్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలి ..

**ఎమ్మెల్యే జారే**





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధికారులకు సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై దరఖాస్తుదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి రసీదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మహిళలు వృద్ధులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ప్రజా పాలన దరఖాస్తుల రిజిస్టర్ను పరిశీలించి, అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనాభయహస్తం దరఖాస్తులు స్వీకరించడం నేటితో ముగుస్తుందని , ఈనెల 17 తేదీలోపు అన్ని దరఖాస్తులు ఆన్లైన్ చేయబడతాయని, ఫిబ్రవరి 1 నుండి అర్హులైన వారికి పథకాలు అందుతాయాన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయడం కోసం ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు చేసిందని మరో నాలుగు హామీలను అమలు చేయాల్సి ఉండగా ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అనివార్య కారణాలతో దరఖాస్తులు చేసుకోలేని వారు మళ్లీ నాలుగు నెలలకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని, ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి జగదీశ్వర్ ప్రసాద్, సర్పంచ్ ప్రమీల, నాయకులు పర్సా వెంకటేశ్వరావు, చెరుకూరి రవి, మరకల లక్ష్మారెడ్డి,తిరుపతి రావు, కార్యకర్తలు, అభిమానులు, పలు శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే పాయం



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – మండలంలోని గొట్టెల్ల గ్రామంలో కొమరం లక్ష్మయ్య- అనసూర్య, నాగేంద్రమ్మ దంపతుల కుమారుడు మహేష్ – లావణ్య (స్వప్న)ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వధూవరులు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11 నుండి వాలీబాల్ టోర్నమెంట్



ములకలపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – యువకులను ఉత్సావంతులుగా చేయడానికి ఈ నెల 11వ తేదీ నుండి 13 వరకు 3 రోజుల పాటు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ఈ నెల 11వ తేదీన శ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం తిమ్మంపేట పంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీలో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను మాజీ జెడ్పిటిసి భత్తుల అంజి ప్రారంభించనున్నారు. శనివారం టోర్నమెంట్ పోటీలకు ముఖ్య అతిథులుగా జారే ఆదినారాయణ అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, బత్తుల అంజి మాజీ జడ్పిటిసిని ఆహ్వానించారు. ఫైనల్ రోజున ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా విన్నర్ కు ప్రైస్ ఇవ్వడం జరుగుతుంది. కావున క్రీడాకారులు యువకులు ఔత్సాహికవంతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 10 వరకు పొడిగించాలి

**– సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి**

భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్) – రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన గ్రామసభల దరఖాస్తుల ను జనవరి 10వ తేదీ వరకు పొడిగించాలని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రభుత్వాన్ని కోరారు. గత నెల 28 నుండి ఈ నెల 6 వరకు ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుకు దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించిందని మధ్యలో సెలవులు రావడం వల్ల అనేకమంది ప్రజలు దరఖాస్తులు పెట్టుకోవడంలో ఇంకా వెనకబడి ఉన్నారని, అందుకోసం ఆరు గ్యారెంటీల కొరకు దరఖాస్తుల స్వీకరణను పొడిగించాలని ఆయన సూచించారు. మరో నాలుగు రోజులు సమయం పొడిగించడం వల్ల ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందడానికి అవకాశం ఏర్పడుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ప్రజల వద్దకే పరిపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

**- పెనగడపలో "ప్రజాపాలన" కార్యక్రమం**



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నేడు చుంచుపల్లి మండలంలోని పెనగడప గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హాజరై ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు నాణ్యమైన పరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాలలో ఉండే నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలనే ఉద్దేశంతో ఈ నూతన కార్యక్రమానికి శ్రీకారంచుట్టారని అన్నారు. తెలంగాణ సంపద ప్రతి కుటుంబానికి చెందాలనేదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఐదు గ్యారెంటీల పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తునామని, ఏ పథకానికి ఎవరు అర్హులవుతారో పరిశీలించి ఆ పథకాన్ని ప్రజలకు అందిస్తామని ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అలాగే వైద్య ఖర్చులకు 5 లక్షలు సరిపోవని ఆరోగ్యశ్రీ క్రింద 10 లక్షలకు పెంచామన్నారు. ఈకార్యక్రమములో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు కరీంపాషా, స్థానిక నాయకులు ఆకిరెడ్డి వెంకన్న, కట్టా శ్రీకాంత్, తిప్పన రాము, నీడాల సుధాకర్, మన్నే శ్రీనివాస్, భద్రరావు, ఉదయ్, వెంకయ్య, శ్రీను, రహీం, సుధాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన రాష్ట్ర మంత్రి సీతక్క



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క టీఎస్ ఏటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ చేసినట్లు శనివారం ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏజన్సీ విద్యారంగ సమస్యలను, ఆదివాసీ టీచర్స్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కుర్సం అంజయ్య, రాష్ట్ర కార్యదర్శులు కుంజ కృష్ణ, ఉండం నాగేందర్‌రావు, మోకాళ్ళ రామచంద్రు, కోరం సంతోష్, వాసం నాగేశ్వరరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చందా రఘుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపల రమేష్‌బాబు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిద్దబోయిన భిక్షం, కల్తీ భాస్కర్, ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. కొర్నిబెల్లి రాఘవరావు, బొగ్గుల లక్ష్మయ్య, వివిధ జిల్లాల కార్యవర్గ సభ్యులు.వట్టం లింగరాజు, మోకాళ్ళ మోహన్‌రావు, చుంచు మహేందర్, చుంచు రవీందర్, తోలెం ఈశ్వర్, పుల్సం సాంబయ్య, చాట్ల నారాయణ, పూసం లక్ష్మీనారాయణ, బిజ్జ సుదర్శన్, పినబోయిన పాపయ్య, అట్టం దామోదర్, కోరం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తులు 4 నెలల తర్వాత తీసుకోబడతాయి

**- చివరి రోజు ప్రజాపాలనలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య**







ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - చివరిరోజు అయిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లందు మండలం, బయ్యారం మండలం లోని ఒడ్డుగూడెం, మాణిక్యారం, కాచినపల్లి, మిర్యాలపెంట, కాంచన గ్రామపంచాయతీల పరిధిలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతామన్నారు. ఈ పథకాలు ఆశామాషివి కావని కాంగ్రెస్ అగ్ర నేతలు అయిన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు ప్రకటించిన పథకాలనిన్నారు. జూన్ 6 తేదీతో ముగిసిన ప్రజా పాలన ఇంతటితో ఆగిపోలేదని ముగిసి పోలేదని మరల నాలుగు నెలలకు ఒకసారి ప్రజాపాలన కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. అప్పుడు ఎవరైనా మిగిలిపోయి ఉంటే చేసుకోవాల్సినటువంటి దరఖాస్తులను చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే అమలు చేసిన రెండు గ్యారెంటీ పథకాలలో మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా తిరిగి అవకాశాన్ని బస్సుల ద్వారా మహిళలకుఉచితంగా కల్పించబడిందని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల వైద్యాన్ని ఉచితంగా పొందవచ్చు అని తెలిపారు. అర్హులైన వారందరికీ రైతు భరోసా, చేయూత,మహాలక్ష్మి, 500 కే గ్యాస్, రేషన్ కార్డులు, పెన్షన్లు తదితర పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి విచారణ చేసి అమలు చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎంపీడీవో డి.బాలరాజు, సర్పంచ్ చాట్ల భాగ్యమ్మ, చుక్కమ్మ, ఇంద్రనగర్ ఎంపీటీసీ రాము, తాటి బిక్షం, రంజిత్, సర్పంచ్ వాజయ్య, ఉపసర్పంచ్ పాండు,పిఎసిఎస్ మూల మధుకర్ రెడ్డి, మిర్యాలపెంట ఎంపీటీసీ సనప సోమేష్, సర్పంచ్ పి.వెంకటేశ్వర్లు తాసిల్దార్ ఎంపీడీవో,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ,డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్, ముసలయ్య, బుక్య ప్రవీణ్, వెంకటపతి,ప్రభాకర్ రెడ్డి, రాము, భాస్కర్, రసమళ్ల నాగేశ్వరరావు, భద్రయ్య, వేల్పుల శ్రీను, భూక్యా కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్ సేవలు వినియోగించుకోవాలి

**- టీజేఎస్ గుండాల మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్**



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) - ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావడానికి కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాంకు తెలంగాణ ప్రభుత్వం ఉన్నత పదవులు ఇచ్చి ఆయన సేవలను వినియోగించుకోవాలని తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు గొల్లపల్లి రమేష్ సూచించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేశారని ఆయన కృషి మేరకు నూతన తెలంగాణ ప్రభుత్వం అత్యంత కీలక పదవి ఇచ్చి ఆయనను సత్కరించాలని కోరారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో.. రంగా కిరణ్

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - అయ్యప్ప స్వాములు 41 రోజుల దీక్షను ముగించుకొని అనంతరం ఇరుముడు కట్టుకొని శబరిమల వెళ్లి ముద్రపు టెంకాయలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా చుంచుపల్లి మండలం, చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలోగల ఆంజనేయస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములు బిజెపి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్‌ను సాధారంగా ఆహ్వానించారు. ఈ ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వాములకు పూలమాలలు వేసి, ఇరుముడి ముద్రపు టెంకాయలో నెయ్యి పోసి స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పారదర్శకంగా ఆన్లైన్ ప్రక్రియను నిర్వహించాలి

**- డిఎల్ పిఓ రాజీవ్ కుమార్.**

గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) - అభయ హస్తం ఆరు గ్యారెంటీ పథకాల కోసం ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా ఆన్లైన్ ప్రక్రియను నిర్వహించాలని డిఎల్ పిఓ రాజీవ్ కుమార్ సూచించారు. శనివారం మండలంలో పర్యటించి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పర్యవేక్షించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీఓ వలి హజరత్, వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి ముత్తినేని

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజాపాలన కార్యక్రమం మిట్టగూడెం, కళ్యాణపురం, వెంకటాపురం గ్రామపంచాయితీలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ముత్తినేని సుజాత ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫ్, సర్పంచులు పర్షిక రాజమ్మ, భూక్యా బుజ్జి, మడకం సాదు, ఏమార్వో స్వర్ణలత, ఎంపీడీవో వరప్రసాద్, ఎంపీవో శ్రీనివాసరావు, ఆర్ఐ రాజేష్, నాగలక్ష్మి, పంచాయితీ సెక్రెటరిలు, కాంగ్రెస్ మండల నాయకులు బొబ్బాల నాగేశ్వరరావు, వలబోజు మురళీకృష్ణ, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యశాలలో కాన్పులు పెంచాలి..



**వ్యాక్సినేషన్ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి..**

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–ప్రభుత్వ వైద్యశాలలో కాన్పులు పెంచేలా కార్యచరణ ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శిరీష సిబ్బంది కి సూచించారు. మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్సి లో ఉన్న పలు రికార్డులను తనిఖీ చేశారు. వ్యాక్సినేషన్, ఔషధాలు రక్త పరీక్ష కేంద్రాలను పరిశీలించి సిబ్బంది సూచనలు చేశారు. పీహెచ్సీ పరిధిలో సీతయిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న వాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించి రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆమె వెంట డిఐఓ డాక్టర్ బాలాజీ, పిహెచ్సి వైద్యాధికారులు ప్రియాంక, తన్మై, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మెచ్చా ..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–అన్నపురెడ్డిపల్లి మండలంలో శనివారం అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత – మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మర్రిగూడెం పంచాయతీ తాటి బుచ్చన్న గూడెం గ్రామంలోని మెచ్చు గోపాల్– నరసమ్మ దంపతుల కుమారులు నాగచైతన్య– నాగచరణ్ పంచల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామస్తులను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు, మోహన్ రావు, ప్రకాష్ రావు తదితరులు ఉన్నారు.

# పెద్దమ్మతల్లి పవిత్రోత్సవాల్లో పాల్గొన్న నాగా సీతారాములు



పాల్వంచ రూరల్, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లాలోనే ప్రముఖ ఆలయంగా పేరుగాంచిన పాల్వంచ జగన్నాథపురం పెద్దమ్మ తల్లి ఆలయంలో వార్షిక పవిత్రోత్సావాల సందర్బంగా జరుగుతున్న పూజలో శనివారం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు నాగా సీతారాములుకు స్వాగతం పలికి ఆశీర్వచనాలు ఇచ్చి.. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమములోపాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు కరీంపాషా, పాల్వంచ మండల అధ్యక్షులు కొండా.వెంకన్న, జగన్నాథపురం సర్పంచ్ బానోత్ అనిత బాలాజీ,కాంగ్రెస్ నాయకులు బత్తుల.వెంకటేశ్వర్లు, జోషి,గంధం నరసింహారావు, అజ్మీర.రమేష్ యువజన కాంగ్రెస్ నాయకులు కొమర్రాజు.విజయ్,దేవా, ఉదయ్ కుమార్ యాదవ్, నాగరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపాలిటీకి దక్కిన అరుదైన గౌరవం





ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–ఇల్లందు మున్సిపాలిటీకి ఓడిఎఫ్ ౦౦ సర్టిఫికెట్ ను కేంద్ర ప్రభుత్వం జారీ చేయడంతో ఇల్లందు మున్సిపాలిటీకి అరుదైన గౌరవం దక్కిందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. ఇల్లందు కోరం క్యాంపు కార్యాలయంలో శనివారం కేంద్ర ప్రభుత్వం చే ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ సర్టిఫికెట్ను పొందేందుకు కారకులైన ఇల్లందు మున్సిపల్ కమిషనర్ నవీన్ ను,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అతహర్ లను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు లు శాలువా కప్పి పూలదండలు వేసి ఘనంగా సత్కరించారు. ఓడిఎఫ్ అనగా ఓపెన్ డెఫికెషన్ ఫ్రీ ప్లస్ ప్లస్ (బహిరంగ మలమూత్ర విసర్జ నను అరికట్టటం) మానవ మల శుద్ధి కేంద్రీకరణ కర్మాగారం ఏర్పర్చి దీని ద్వారా పంటలకు ఎరువు ను అమ్మకాలు ప్రారంభించడం లాంటి పనులను చేపట్టినందుకు ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ కేంద్ర ప్రభుత్వం చే సర్టిఫికెట్ను ఇల్లందు మున్సిపాలిటీకి సాధించేందుకు కృషిచేసిన అందరికీ పట్టణ ప్రజల తరఫున పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలను కోరం కనకయ్య మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి తెలియజేశారు. ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ , సాధించిన మున్సిపాలిటీల పేర్లు నిన్న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని, అందులో ఇల్లందు మున్సిపాలిటీకి ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ సర్టిఫికెట్ జారీ చేసిందని,ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖమ్మం, ఇల్లెందు మున్సిపాలిటీలకు ఈ అరుదైన గౌరవం దక్కించుకున్నారని తెలిపారు. ఈ గుర్తింపు రావడంతొ ఇల్లందు మున్సిపాలిటీక్కి మరింత బాధ్యత పెరిగిందని గుర్తు చేశారు. సమిష్టి కృషి వల్లే ఇదంతా సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంకు షావలి, మున్సిపల్ కౌన్సిలర్లు వార రవి , అంకెపాక నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర ఈశ్వర్ , పత్తి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరుకు శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని

కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )–కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఆమెకు పుష్పగుచ్చాన్ని అందించి జన్మదిన శు బాకాంక్షలతోపాటు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు, ప్రజాపాలన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడంపట్ల అభినందనలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంతోపాటు జిల్లాలోని పలు సమస్యలు, అంశాలపై చర్చించారు. ఇటీవల పేదలకు పంపిణి చేసిన ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిర్వాసితులకు కేటాయించిన స్థలాల కేటాయింపు ప్రక్రియ త్వరిత గతిన పూర్తిచేసి లబ్దిదారులకు అందించాలని కోరారు, పెండింగులో వున్న ఆర్ఆర్ ప్యాకేజీలు అందించాలని, ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తిచేసే విదంగా చర్యలు చేపట్టాలని కోరారు.





# దరఖాస్తులను త్వరితగతిన ఆన్లైన్ చేయాలి



**డీపీవో లక్ష్మీరమాకాంత్**

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అధికారులు ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన ఆన్లైన్ చేయాలని డీపీవో లక్ష్మీ రమాకాంత్ సూచించారు. శనివారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో డేటీ ఎంట్రీ ఆపరేటర్లు చేస్తున్న ఆన్లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో ఆన్లైన్ చేయాలని,పారదర్శకంగా ఈ ప్రక్రియ జరగాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా ఆన్లైన్లో వివరాలు ఎనమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో వివేక్రామ్, ఎంపీవో సునీల్ శర్మ, మండల పరిషత్ సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఉన్నారు.

# ముగిసిన ప్రజాపాలన గ్రామసభలు

**దరఖాస్తులు పరిశీలించిన అదనపు కలెక్టర్ రాంబాబు**



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం ప్రజాపాలన గ్రామసభలు మండలంలో శనివారంతో ముగిశాయి. చివరిరోజు మండల పరిధిలోని సారపాక, కోయగూడెం, సోంపల్లి గ్రామాల్లో ఎ గ్రామసభలు నిర్వహించారు. సారపాకలో గ్రామసభను జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు సందర్శించి అక్కడ ప్రజలు అధికారులకు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించారు. ప్రజాపాలన గ్రామసభల ముగింపు కావడంతో ఆయన ఆయా గ్రామాల్లో పర్యటించి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. సారపాకలో 5691, కోయగూడెంలో 322, సోంపల్లిలో 390 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అధికారులు తెలిపారు. మండలంలో 28వ తేదీ నుంచి ఇప్పటివరకు జరిగిన గ్రామసభల్లో మండలంలోని 18 పంచాయతీల నుంచి 18,785 దరఖాస్తులు స్వీకరించారు. ఈ గ్రామసభల్లో ఎంపీడీవో వివేకామ్, తహశీల్దార్ తిరుమలాచారి, ఎంపీవో సునీల్ శర్మ, మండల వ్యవసాయ అధికారి శంకర్, విద్యుత్ శాఖ ఏఈ గుర్రం ఉపేందర్, ఆయా పంచాయతీల సర్పంచ్లు తుపాకుల రామలక్ష్మితో సారపాక ఈవో కంది మహేష్, ఇతర శాఖల అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి అక్రమ తొలకలపై తహసీల్దార్ ముజాహిద్ ఉక్కుపాదం

**. అక్రమార్కులపై పోలీస్ కు పిర్యాదు**



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )– మండల పరిధిలోని మందలపల్లి గ్రామ శివారులో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న అక్రమ మట్టి తోలకాలపై స్థానిక తహసిల్దార్ మహమ్మద్ ముజాహిద్ ఉక్కు పాదం మోపారు అక్రమంగా మట్టిని తవ్వుతున్న క్వారీ వద్దకు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు చేరుకొని తోలకాలకు నిల్వ ఉంచిన సుమారు 420 ట్రాక్టర్ల మట్టిని పంచనామ నిర్వహించి సీట్ చేశారు ఈ క్రమంలోనే అక్రమంగా మట్టి తోలకాలు నిర్వహించిన అక్రమార్కులను గుర్తించే దిశగా విచారణ చేపట్టాలని స్థానిక ఎస్సై రవికుమార్ తాసిల్దార్ ముజాహిద్ పిర్యాదు చేశారు ఈ దిశలోనే సీజ్ చేసిన మట్టి తదుపరి ఆదేశాల కొరకు జిల్లా మైనింగ్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు అక్రమార్కులు ఎటువంటి వారైనా చట్టపరేమైనా చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ తెలిపారు.

# ఘనంగా ముగిసిన రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాలు

**- గ్రామీణ, గిరిజన విద్యార్థులు సహజంగా ధృడంగా ఉంటారు**
**- కొత్తగూడెం ఎం.ఎల్.ఏ కూనంనేని సాంబ-శివరావు**








కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – గత మూడు రోజులుగా స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు జరిగిన రాష్ట్రస్థాయి 4వ, గిరిజన క్రీడోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ ముగింపు సమావేశానికి ప్రతీక్ జైన్, ప్రాజెక్టు ఆఫీసర్ ఐటీడీఏ భద్రాచలం, కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే కొత్తగూడెం ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రతీక్ జైన్, ఐటిడిఏ భద్రాచలం, అండర్ 17 వాలీబాల్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభించి విద్యార్థులతో వాలీబాల్ ఆడి విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కొత్తగూడెం ఎం.ఎల్.ఏ కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఆయన సందేశం ఇస్తూ గ్రామీణ గిరిజన విద్యార్థులు సహజంగా ధృఢంగా ఉంటారు ఇలాంటి పిల్లలను క్రీడలలో తర్ఫీదు ఇచ్చినట్లయితే భవిష్యత్తులో దేశానికి ఎంతో ఉపయోగపడతారని ఆశించారు. పిల్లలలో చదువు సామర్థ్యము రెండు కలిస్తే గొప్ప విజయాలు సాధిస్తారని, కావున పిల్లలు క్రీడలతో పాటు చదువులో ముందుండాలని కోరారు. అనంతరం భద్రాచలం ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ సందేశమిస్తూ బాల బాలికలందరూ క్రీడా నైపుణ్యం పెంచుకోవాలని కోరారు. కొంతమంది బల, బాలికలను సభలో వారి అనుభవాలను గురించి మాట్లాడించారు. వారు సభలో ప్రసంగించిన విధాన్ని మెచ్చుకున్నారు. పిల్లలకు పాఠశాలల్లో ప్రసంగ పోటీలను ఏర్పరచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను కోరారు. గిరిజన విద్యార్థులు ఐఏఎస్ ఐపీఎస్.సాధించాలని ఆకాంక్షించారు. గిరిజన పిల్లలు తనలాగా ఐఏఎస్ సాధించి ఏదైనా ఒక ఐటిడిఏ.లో. పి.ఓ. సీట్లో కూర్చున్ననాడు తను చాలా సంతోషిస్తానన్నారు. హెచ్.డేవిడ్ రాజ్ ఏపీఓ జనరల్ ఐటిడిఏ భద్రాచలం వారు ఈ క్రీడా పోటీలలో సౌకర్యాలు చాలా బాగా ఉన్నాయని నిర్వహణ బాగుందని నిర్వాహకులను అభినందించారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఈ క్రీడా పోటీలు గురించి మాట్లాడిన సందర్భంలో తమ అనుభవాలను చాలా చక్కగా వివరించారని మెచ్చుకున్నారు. అనంతరం వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవం జరిగినది. ఈ క్రీడలలో ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను ఐటిడిఏ భద్రాచలం గెలుపొందగా అథ్లెటిక్స్ నందు ఓవరాల్ ఛాంపియన్షిప్‌ను ఐటిడిఏ ఉట్నూర్ గెలుపొందినది. ఈ క్రీడలలో ఫైనల్ లీగ్‌లో వాలీబాల్‌లో మొదటి బహుమతి( బాలికలు) భద్రాచలం, రెండవ బహుమతి (బాలికలు): ఉట్నూరు, మొదటి బహుమతి( బాలురు) భద్రాచలం, రెండవ బహుమతి (బాలురు)–ఏటూరు నాగారం గెలుపొందారు. ఖోఖోలో మొదటి బహుమతి ( బాలికలు): ఉట్నూరు రెండవ బహుమతి( బాలికలు): ఏటూరు నాగారం, మొదటి బహుమతి ( బాలురు):ఉట్నూరు రెండవ బహుమతి (బాలురు)– భద్రాచలం, టెన్నికాయిట్‌లో మొదటి బహుమతి (బాలికలు, బాలురు)– ఉట్నూరు, రెండవ బహుమతి (బాలికలు) ఉట్నూరు, రెండవ బహుమతి (బాలురు)–భద్రాచలం, క్యారమ్స్‌లో మొదటి బహుమతి (బాలురు, బాలికలు): భద్రాచలం వారు గెలుపొందారు. అదేవిధంగా చెస్‌లో మొదటి, రెండవ బహుమతి (బాలికలు) ఉట్నూరు, మొదటి బహుమతి (బాలురు) భద్రాచలం, రెండవ బహుమతి (బాలురు) ఉట్నూరు వారు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పి.మణెమ్మ డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఐటీడీఏ భద్రాచలం, హెచ్.డేవిడ్‌రాజ్ ఏపీఓ జనరల్ ఐటిడిఏ భద్రాచలం, స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి.జ్యోతి జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్స్ బి.గోపాల్‌రావు భద్రాచలం, బి.రమేష్ ఉట్నూర్, మీనారెడ్డి ఆసిఫాబాద్, కిష్టు వరంగల్, జి.చందన్ పీజీహెచ్‌ఎం అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ, ఎస్.చంద్రమోహన్ ఏటీడీవో దమ్మపేట, ఎస్.కే.జహీరుద్దీన్ ఏటిడిఓ వైరా, పి.నరసింహారావు ఏటిడిఓ భద్రాచలం, బి.రూపదేవి ఏటిడిఓ ఎల్లందు, ఏసీఎంవో టి.రమణయ్య భద్రాచలం, ఏసియన్‌ఓ డి.నాగేశ్వరరావు ఖమ్మం, బి.చందు స్పోర్ట్స్ స్కూల్ హెచ్.యం. కిన్నెరసాని, బి.శారద స్పోర్ట్స్ స్కూల్ హెచ్‌ఎం కాచినపల్లి పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన–సామాజిక బాధ్యత

**–జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి**






కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )– ప్రజలకు పని కల్పన, పోషకాహార భద్రత, అందరికీ ఉచిత విద్య అమలు ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యంగ పేదరికానికి దూరంగ జీవించగలుగుతారాని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి అన్నారు. శనివారం అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్, పాల్వంచలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్యఅతిథిగ పాల్గొని ప్రసంగించారు. పేద పిల్లలకు ఉచిత విద్యను అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థిక ఆధాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగం ను తగ్గించవచ్చని తెలిపారు. ఆర్థిక అసమానత్వంను తగ్గించడం, బడుగు బలహీన వర్గాల సుస్థిరాభివృద్ధికి కృషి చేయడం కొరకు ప్రభుత్వాలు పాటు పడాలని అని అన్నారు. కార్యక్రమం అనంతరం అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ జెల్ శిరీష, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, అనుబోస్ ఇంజినీరింగ్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ భరత్ కృష్ణ, కాలేజ్ డైరెక్టర్ టి.అవని, కరెస్పాండెంట్ డి.రామారావు, పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి ఈవో రజని కుమారి, లైన్స్ క్లబ్ ట్రెజరర్ ఎండి రంజాన్ అలీ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, న్యాయవాది మెందు రాజమల్లు కళాశాల విద్యార్థినిలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను నిర్ధేశిత ప్రొఫార్మాలో తెలపాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – శనివారం జిల్లా ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక. ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిర్దేశిత ప్రొఫార్మాలో తెలియచేయాలని సూచించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని 5 నియోజకవర్గాలైన పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం నియోజక వర్గాలలో మొత్తం 972858 మంది ఓటర్లున్నట్లు ఆమె చెప్పారు. 474520 మంది పురుషులు, 498290 మంది స్త్రీలు, 48 మంది థర్డ్ జండర్స్, ఎన్నారైలు 53 మంది, సర్వీస్ ఓటర్లు 728 మంది ఉన్నట్లు చెప్పారు. ముసాయిదా ఓటరు జాభితాను ప్రతి ఓటరు పరిశీలించి అబ్యఅంతరాలు, తప్పులు, సవరణలు, జాబితాలో ఉన్నటువంటి ఆక్షేపణల అబ్యంత రాలపై ఈ నెల 22వ వరకు దరఖాస్తు చేయడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు. నిర్దేశించిన గడువులోగా వచ్చిన అబ్యంతరాలను క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించి ఫిబ్రవరి 2 వరకు పూర్తి చేసి ఫిబ్రవరి 8వ తేదిన తుది ఓటరు జాబితాను ప్రకటిస్తామని చెప్పారు. ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి నూతన ఓటరు నమోదుకు ఫారం–6, తప్పోప్పుల సవరణకు ఫారం–8, ఓటరు జాబితాలోని పేర్ల పై ఆక్షేపణలు, వలస వెళ్లిన, మరణించిన వారి వివరాలు తెలపడానికి ఫారం–7 లో వివరాలు అంద చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రోహిత్ రాజు





**కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్)** – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన ఎస్పీగా బి.రోహిత్ రాజు బాధ్యతలు చేపట్టారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న రోహిత్ రాజు ఎస్పీ డా.వినీత్.జి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీస్ అధికారులు నూతన ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. 2018 బ్యాచ్ నకు చెందిన ఐపీఎస్ అధికారి రోహిత్ రాజు ప్రస్తుతం హైద్రాబాద్ సిటీ సౌత్ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ)గా విధులు నిర్వర్తిస్తూ భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీగా బదిలీ అయ్యారు. గతంలో భద్రాచలం ఏఎస్పీగా పని చేస్తూ పదోన్నతిపై గ్రేహౌండ్స్ ఏస్పీగా బదిలీ అయ్యారు. 2023 నవంబర్ నెలలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా బదిలీ అయ్యారు. ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు.

## బొడ్రాయి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే

ములకలపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – ములకలపల్లి మండలం, పాత గంగారం గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి వార్షికోత్సవ పూజా కార్యక్రమానికి అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామప్రజలు ఎమ్మెల్యే జారేని సాధరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజల యోగక్షేమాలను అడుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# పేదల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకే ప్రజాపాలన గ్రామసభలు

**- పారదర్శకంగా గ్యారెంటీ పథకాలు అందిస్తాం**
**- పెనగడప ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే కూనంనేని**




చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్త ప్రభుత్వం సరికొత్తగా ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాలు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతాయని, వారి స్థితిగతులు మారేందుకు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప గ్రామపంచాయతీ ప్రజలకోసం ఏర్పాటుచేసిన గ్రామసభ, ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడారు. ప్రతి దరఖాస్తు విలువైనది, ఎంతో ఆశతో ప్రజలు చేసిన ధరఖాస్తులని నిర్లక్ష్యం చేయకుండా డేటాబేసులో నమోదు చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి వివక్షత ఉండబోదని, పథకాల పంపిణీ పారదర్శకంగా ఉంటుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామసభలు ఉత్సాహపూరిత వాతావరణంలో జరుగుతున్నాయని, స్వీకరణ కార్యక్రమం తుదిదశకు చేరుకుందని అన్నారు. సభలను విజయవంతంగా నిర్వహించిన అధికార యంత్రాంగానికి, సహకరించిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. అనివార్యపరిస్థితిలో దరఖాస్తు చేసుకోలేని పేదలకు తొలివిడతలో అవకాశం ఇచ్చేవిధంగా ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. సభలో అగ్రికల్చరల్ ఏవో రాజేశ్వరి, గ్రామ కార్యదర్శి హనుమంతు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, ఎంపీటీసీ అచ్చ నాగమణి, ఉప సర్పంచ్ కట్ల సంతోష్, స్థానికులు నీదల సుధాకర్, మన్నే వీరభద్రరావు, కట్ల ఉదయ్, ఏ వెంకన్న, రాము, శ్రీకాంత్, దాసరి సన్నీ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనతో ప్రజల వద్దకు ప్రభుత్వం

**- డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**




పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను ఇచ్చిన హామీల అమలుకుగాను ప్రజాపాలనతో ప్రభుత్వంను, అధికారులను ప్రజల వద్దకు తీసుకువచ్చారని డిసిఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ప్రజాపాలన సభల చివరి రోజున, పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని, పాయకాలు యానంబైలు (పుల్లాయిగూడెం) గ్రామాలలో జరిగిన ప్రజాపాలన సదస్సులను కొత్వాల సందర్శించారు. దరఖాస్తులు అందజేయ వచ్చిన ప్రజలతో కొత్వాల ముచ్చటించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, తెలంగాణ అభివృధ్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం, 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు అందిస్తుందని అన్నారు. ప్రజాపాలన సభలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల చెంతకు ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని, రాష్ట్రంలో ఇప్పటివరకు కోటికి పైగా దరఖాస్తులు వచ్చాయని, ఇకపై ప్రతి నాలుగు నెలలకోసారి ప్రజాపాలన కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కనకదుర్గ, ఏఓ శంభో శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మాజీ జెడ్‌పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ యర్రంశెట్టి మధు, నాయకులు శెట్టిపల్లి తిరుపతయ్య, కట్ల సోమయ్య, పైడిపల్లి మహేష్, గండు భరత్, వుండేటి శాంతివర్ధన్, ధర్మసోత్ ఉపేందర్, పాబోలు నాగేశ్వరరావు, పాషాలి, తదితరులు పాల్గొన్నారు.

## మహా యజ్ఞంలా అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

**- భక్తి పార్వశంతో పులకించిన మొండికుంట!!**

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) - మండలపరిధిలోని మొండికుంట పరిధిలో గల గ్రామ ప్రజలందరూ తమ ఇండ్లను శుభ్రపరుచుకుని ఆ అయోధ్య బాలరాముడి అక్షింతలు తీసుకొని ఆ అయోధ్య రాముడే తమ తమ ఇండ్లకు వచ్చినట్టుగా ఆధ్యాత్మికతో మురిసిపోయారు..!! వివరాల్లోకి వెళితే... అశ్వాపురం మండలంలోని మొండికుంటలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు మొండికుంట గ్రామపంచాయతీ లోని బిజి కొత్తూరు హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి బి.జి కొత్తూరు మొండికుంట లో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈనెల 22న అయోధ్యలో శ్రీ బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా తర్వాత ఇంట్లో దీపాలు వెలిగించి, అక్షింతలను దేవుని వద్ద ఉంచి, కుటుంబసభ్యులపై చల్లాలని ఈ ప్రాంత శ్రీరామతీర్థ క్షేత్ర ట్రస్ట్‌సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు..



## ప్రశాంతంగా ముగిసిన ప్రజా పాలన గ్రామసభలు

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీల ప్రజా పాలనగా గ్రామసభలు ప్రశాంతంగా ముగిసినట్లు మండల అభివృద్ధి అధికారి వీరబాబు శనివారం తెలిపారు. మండలంలోని 36 గ్రామపంచాయతీలో గృహలక్ష్మి, మహాలక్ష్మి, ఇంద్రమ్మ గృహాలు తదితర పథకాల గురించి వేలాది దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజా పాలన గ్రామసభలో భాగంగా 28 డిసెంబర్ 2023 నుండి జనవరి 6 2024 వరకు జరిగిన ప్రజా పాలన గ్రామసభలో మండలంలోని 36 పంచాయతీలలో ని గ్రామ ప్రజలు 35,959 దరఖాస్తులు అందజేశారని,15,464 దరఖాస్తులు రాగా ఐదు గ్యారెంటీ ల కొరకు 16,787 దరఖాస్తులు మరి ఇతర సమస్యలపై 3708 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇంకా కొన్ని దరఖాస్తులు అందవలసి ఉందన్నారు.

# జిల్లా కలెక్టరుకు శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని

**- పాల్వంచలో రిజిస్ట్రేషన్ ప్రక్రియపై దృష్టి సారించాలి**
**- కలెక్టర్, రెవిన్యూ అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలతోపాటు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ రాంబాబు, డిఆర్వో రవీంద్రనాథ్లతో సమావేశమయ్యారు. పాల్వంచ పరిధిలోని సర్వే 444, 817, 727, 999 తదితర సర్వే నెంబర్ల పరిధిలో స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయిందని, దీంతో స్థల, గృహ యజమానులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సాంకేతిక ఇబ్బందులను త్వరితగతిన అధిగమించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు, ప్రజాపాలన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించడంపట్ల అభినందనలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంతోపాటు జిల్లాలోని పలు సమస్యలు, అంశాలపై చర్చించారు. ఇటీవల పేదలకు పంపిణీ చేసిన ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిర్వాసితులకు కేటాయించిన స్థలాల కేటాయింపు ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని కోరారు, పెండింగులో వున్న ఆర్ఆర్ ప్యాకేజీలు అందించాలని, ప్రైజెక్టులు త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

# ఫాతిమా షేక్ జన్మ దినాన్ని నిర్వహించాలి

**- మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం ఆధునిక భారత దేశ మొట్ట మొదటి ముస్లిం మహిళా విద్యావేత్త "ఫాతిమా షేక్" జన్మ దిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ గురుకులాలతో పాటు ఉర్దూ మీడియం విద్యా సంస్థల్లో అధికారికంగా నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా శనివారం నాడు మైనారిటీ గురుకులాల కార్యదర్శి ఆయేషా మస్రత్ ఖనంను లేఖ ద్వారా కోరారు. సావిత్రీ బాయి పూలేతో కలిసి అణగారిన వర్గాల మహిళలకు, పిల్లలకు అక్షర జ్ఞానాన్ని ప్రసాదించి, భారత దేశ మొట్ట మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలుగా పేరు ప్రఖ్యాతలు గడించిన ఫాతిమా షేక్ జన్మదిన వేడుకలను జనవరి 9న అధికారికంగా నిర్వహించాలని కోరారు.



## వై ఎస్ జగన్ మాదిగ వ్యతిరేక విధానాలు మార్చుకోవాలిురాజన్న మాదిగ

**-ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మాదిగల విద్యార్థి మహాసభను పర్మిషన్ నిరాకరించటం చాలా దారుణం**

**-ఖమ్మం కలెక్టరేట్ ముందు ఆందోళన చేపట్టిన ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పి నాయకులు**

**-వి. సి రాజశేఖర్ ను విధులు నుంచి తొలగించాలి-సునీల్ మాదిగ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు ఈ నెల 6వ తారీఖున నిర్ణయించిన మాదిగ విద్యార్థుల సమైక్య మహాసభ కు పర్మిషన్ ఇవ్వకుండా నిరాకరించినందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాదిగల పట్ల వివక్షత చూపుతూ సభకు పర్మిషన్ ఇవ్వకుండా చేసిన ందుకు గాను కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రెండు తెలుగు రాష్ట్రాలలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పీ నాయకులు ధర్నా ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఇంచార్జ్ యాతాకుల రాజన్న మాదిగ హాజరై మాట్లాడుతూ.. జగన్ ప్రభుత్వం మాదిగల పట్ల నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తుందని తీరు మార్చుకోకుంటే మాదిగ నుంచి ప్రతిఘటన తప్పదని వి.సి రాజశేఖర్ ను పదవి నుంచి తొలగించి మాదిగ విద్యార్థి జాతీయ మహాసభకు పర్మిషన్ ఇవ్వాలని లేని పక్షంలో మాదిగల ఆగ్రహం చవిచూడక తప్పదని హెచ్చరించడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఎం.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులుఊటుకూరి రత్నాకర్ మాదిగ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జిపగిడి కత్తుల ఈదయ్య మాదిగ మధిర నియోజకవర్గ ఇన్చార్జి కోట హనుమంతరావు మాది గవైరా నియోజకవర్గ ఇన్చార్జ్కూరపాటి ప్రభాకర్ మాదిగ రాష్ట్ర నాయక ులుచిలక నాగరాజు మాదిగఎమ్మార్పీఎస్ నాయకులు బాకీ శీను మాదిగ. తోళ్ళ సురేష్ మాదిగ గాజుల నరసింహారావు మాదిగ కొండూరు రాజేష్ మాదిగ పగిడిపల్లి రవీంద్ర మాదిగ బలవంతపు నరసింహారావు మాదిగపగిడిపల్లి బాబు మాదిగ జొన్నగడ్డ వెంకటేశ్వర్లు కొలిక పొంగు వెంకటరావు మాదిగగట్టి గుండె కిషోర్ మాదిగపులిపాటి ప్రకాష్ మాదిగనూకల నాగేశ్వరావు మాదిగవీరస్వామి మాదిగఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టండి

**-పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**

పేద, బడుగు, బలహీనవర్గాలకు విద్యను దూరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వము అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను త్రిప్పి కొట్టాలని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు. స్థానిక ఖమ్మం నగరంలోని రమనరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పి డి ఎస్ యు జిల్లా జనరల్ బాడీ సమావేశం లో ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి ప్రారంభానికి ముందు పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ అమరవీరులకు సంతాప తీర్మానం ప్రకటి ంచారు. ఆనంతరం నివాళ్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆజాద్ మాట్లాడుతూ శాస్త్రీయ భావజాలాన్ని చోపించేటువంటి పాఠ్యాంశాలను తొలగించి, అశాస్త్రీయ భావజాలంతో కూడిన మత చాందస భావాలతో కూడిన పాఠ్యాంశాలను విద్యార్థులకు చెప్పించడం ఎంతవరకు సమంజసంమన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధులను కేటాయించకుండా యూనివర్సిటీ గ్రాండ్స్ విడుదల చేయకుండా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాలు ఉన్నత చదువులకు ప్రోత్సాహంగా ఇచ్చే మౌలానా ఆజాద్ ఫెలోషిప్ సైతం ఎత్తివేసిందని వారు విమర్శించారు. మాజీ పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను నీరుగారిచే విధంగా వ్యవహరిస్తుందన్నారు. అందులో భాగంగానే భారత న్యాయ చట్టాల పేరుతో మనువాద భావజా లాన్ని తీసుకువచ్చారన్నారు. భారత రాజ్యాంగా న్ని మార్చేటువంటి పుత్రెలకు వ్యతిరేకంగా విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఝాన్సీ, జిల్లా ఉపాధ్యక్షులు దీపిక, నవీన్, సహాయ కార్యదర్శి కిరణ్, కోశాధికారి లక్ష్మణ్, నాయకులు కరుణ్, శ్రీకాంత్, శశి, చంద్రశేఖర్, శ్రీకాంత్ , గురు పాల్గొన్నారు.

## ఖేల్ ఇండియా

**- నరేంద్రమోడీ వాలీబాల్ పోటీలు ప్రారంభం**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తవుతున్న సంద ర్భంగా దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు" ఖేల్ ఇండియా" పేరుతో వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహి స్తున్నారు. పోటీలలో సత్తుపల్లి మండల బి.జె.పి అధ్యక్షులు పాలకొళ్ళు శ్రీనివాస్ అధ్యక్షతన సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల వాలీ బాల్ క్రీడాకారులకు వాలీబాల్ పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఆర్.టి.ఐ సంగం వెంకట పుల్లయ్య హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక ధృఢత్వంతో పాటు, మానసిక వికాసం, ఏకాగ్రత, ఆత్మవి శ్వాసం ,పట్టుదల పెరుగుతాయన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పోటీలు నిర్వహిస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిత్రా, జొన్నలగడ్డ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక దిగుబడులకు రారాజు సుమంత్ సీడ్స్

**-విత్తనాల రకం ఎంపికలోనే రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**-పండితాపురంలో మహా రైతు క్షేత్ర ప్రదర్శన**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**

మిరప సాగులో అధిక దిగు బడులకు రారాజు సుమంత్ సీడ్స్ అని ఏరియా మేనేజర్ గంట కృష్ణ , ఖమ్మం డిస్ట్రిబ్యూటర్ వంకాయలపాటి సాయికృష్ణ అన్నారు. పండితాపురంలో రైతు కొమ్మినేని వెంకటేశ్వర్లులో సాగు చేస్తున్న నాలుగు ఎకరాల సుమంత్ 82 ప్రభాకర్ హైబ్రిడ్ సీడ్స్ మిరప తోటలో మహా రైతు క్షేత్ర ప్రదర్శన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ మాట్లాడుతూ నాణ్యతతో పాటు చీడపీడలను తట్టు కోవడంలో తమ విత్తనానికి తిరుగు లేదన్నారు . పరిస్థితులు అనుకూలంగా లేకపోయినప్పటికీ అధిక దిగుబడులను సాధిస్తుందని తెలిపారు. ఎకరానికి కనీసం 35 క్వింటాలు తక్కువ కాకుండా దిగుబడి వస్తుందన్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధి తమ సంస్థ లక్ష్యమన్నారు. కామేపల్లి రఘునాథపాలెం ఏనుకూరు మండలాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో హాజరై క్షేత్ర ప్రదర్శనలు మిరప తోటను సందర్శించి రైతు అనుభవాలను తెలుసుకున్నారు. ప్రతినిధులు రాంప్రసాద్ విజయ్ సంజీవ్ సాయిరాం మురళీకృష్ణ ,కొండాయిగూడెం సొసైటీ డైరెక్టర్ అంబడిపూడి వెంకటేశ్వర్లు, కొమ్మినేని సరిత 800 మంది రైతులు పాల్గొన్నారు.

## బుక్కా కృష్ణవేణి పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

సత్తుపల్లి సభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పెనుబల్లి మండలంలో పర్య టించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకు రాలు బుక్కా క్రిష్ణవేణి కి ఇటీవల కాలుకి శస్త్ర చికిత్స జరగగా ఎమ్మెల్యే రాఘమయి ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యకలాపాలు పాల్గొనాలని మట్ట రాగమయి ఆకాంక్షించారు. అలాగే పెనుబల్లి, కోంద్రుపాడు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరయ్యారు. తాళ్ల పెంట గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించారు. పాత కారాయి గూడెంలో నరకుల్ల సీతమ్మ మృతి చెందగా ఆమె పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభయా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాలు సేకరణ

**- ఖమ్మం నేత్రనిధికి నేత్రాలు తరలింపు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం వియ్యం బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చీపి నరసింహారావు తల్లి చీపి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబ సభ్యులకి అంగీకారంతో అభి ఆ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆమె నేత్రాలను ఖమ్మం నేత్ర నిధికి తరలించారు. ఈ కార్యక్రమంలో అభయ లైన్స్ క్లబ్ వ్యవస్థాపకులు వేముల నరసింహారావు, మేడ రామారావు, ఏమని వెంకట్రావు, దొంతు మాధవరావు, చీపి వెంకటేశ్వర్లు, వంగ గిరిజాపతిరావు, మేకతొట్టి కాంతయ్య, గుణగంటి లక్ష్మీనారాయణ, వంగ స్వామి, చలమాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీనివాస్ మాతృమూర్తి మృతి పట్ల ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం

**-కుటుంబ సభ్యులకు నామ ప్రగాఢ సానుభూతి**



**ఖమ్మం, జనవరి 06 :సూర్య మేజర్ న్యూస్.**

ఆంధ్రజ్యోతి దినపత్రిక ఎడిటర్ కె. శ్రీనివాస్ మాతృమూర్తి కండ్లకుంట రంగనాయకమ్మ శనివారం తెల్లవారుజామున కన్నుమూయడం పట్ల బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో సంతాపం ప్రకటిం చారు. ఆయన కుటుంబానికి , వారి బంధు, మిత్రులకు , శ్రేయోభిలాషులకు ఎంపీ నామ ప్రగాఢ సానుభూతి తెలిపారు. రంగనా యకమ్మ గారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థి%8% చారు. ధైర్యంగా ఉండాలని కుటుంబానికి భరోసా కల్పించారు. శ్రీనివాస్ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు గుర్తు చేసుకున్నారు.

# ప్రభుత్వ గురుకులాలలో ఐదవ తరగతిలో ప్రవేశాల దరఖాస్తు గడువు పెంపు

**- పి.పి.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల.రమణ**



**ఖమ్మం సూర్య బ్యూరో జనవరి 6:**

తెలంగాణా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్.సి,బి.సి, ఎస్.టి గురుకుల పాఠశాలలలో ప్రవేశానికి ఫిబ్రవరి 11 న జరుగు ఐదవ తరగతిలో ప్రవేశమునకు జరుగు ఉమ్మడి ప్రవేశ పరీక్ష (వి - టీజీ సెట్ ) గడువును ఈ నెల 20 వరకు పొడిగించినట్లు సాంఘీక సంక్షేమ గురుకులాల కార్యదర్శి, వి-టీజి సెట్ కన్వీనర్ డా. నవీన్ నికోలస్ ప్రకటించారని ప్రోగ్రేసివ్ పేరెంట్స్ లీగ్(పి.పి.ఎల్) రాష్ట్రఉపాధ్యక్షులు పప్పుల.రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకులాల్లోని వసతి, సదుపాయాలు మరియు సుదీర్ఘ అనుభవం గల ఉపాధ్యాయులచే ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందించుటయే కాక విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి ఆసక్తి ఉన్న రంగాలలో శిక్షణ ఇప్పించి వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని నేడు గురుకులాల్లోని విద్యార్థులే రాష్ట్ర,దేశ క్రీడల్లో రాణిస్తున్నారని అంతేకాక కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా మెడికల్, ఇంజనీరింగ్ లలో అత్యధిక సీట్లు సాధించడమే కాక దేశంలోనే ప్రతిష్టాత్మకమైన అజిమ్ ప్రేమజి,ఢిల్లీ మరియు సెంట్రల్ యూనివర్సిటీ లలో సీట్లు సాధించడం జరుగుతుందని తెలియజేసారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామీణ పేద విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని కోరారు వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 1800 425 45678, www.tgcet.cgg.gov.in, సంప్రదించాలని కోరారు.

# యాదవ, కురమ గొర్రెల సమస్యలను పరిష్కరించాలి

**- జి.ఎం.పి.ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ప్రభుత్వం విధానం ప్రకటించే వరకు గొర్రెల డిడి డబ్బులు వాపస్ తీసుకోవద్దని జియంపియస్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కాసాని ఐలయ్య పిలుపు నిచ్చారు. గొర్రెల పంపిణీ పథకంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం 2 లక్షల రూపాయలు వెంటనే నగదు బదిలీ చేయాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కాసాని ఐలయ్య విజ్ఞప్తి చేశారు.పెనుబల్లి ఫంక్షన్ హాల్ లో జియంపియస్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఐలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల మంది యాదవ్, కురుమలు డిడి డబ్బులు చెల్లించారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో 11 వేల మంది రూ.50 కోట్ల డిడీలు కట్టి 18 నెలలు అవుతుందన్నారు. గత ప్రభుత్వం నగదు బదిలీ చేస్తానని మోసం చేసిందన్నారు. ఫలితంగా ఎన్నికల్లో బిఆర్ఎస్ కి యాదవ్, కురుమలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే హామీని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి విధి విధానాలు ప్రకటించే వరకు డిడి డబ్బులు వెనక్కి తీసుకోవద్దని కోరారు. త్వరలో సంఘం ముఖ్యమంత్రి కలిసి ఈ సమస్య పై వివరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు చింతల చెర్వు కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి తుశాకుల లింగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మామిళ్ళ వెంకటేశ్వరరావు, నాయకులు గాయం తిరుపతి రావు, భట్టు నర్సింహా రావు, మామిళ్ళ సోమయ్య, తోట కృష్ణ, పాశం తిరుపతిరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తాం - ఎమ్మెల్యే రాగమయి

**-కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, - మరో నాలుగు నెలల్లో రెండో విడత ప్రారంభం**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

తెలంగాణ రాష్ట్రంలో పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీలో సాధ్యమని గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి నిరూపించిందని సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ అన్నారు.అభయహస్తం ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం పెనుబల్లి మండలంలో పది రోజులు పాటు దిగ్విజయంగా కొనసాగి మొదటి విడత ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ విజయవంతంగా ముగిసింది. పెనుబల్లి మండలంలో 06 తేదీ లంకపల్లి, తాళ్లపెంట, తుమ్మలపల్లి, గ్రామాల్లో 6 గ్యారంటీల దరఖాస్తు ఫారాలను అధికారులు స్వీకరించారు. లంకపల్లి, తాళ్లపెంట గ్రామాల్లోని అభయహస్తం దరఖాస్తు ఫారాల స్వీకరణ కౌంటర్లను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరవ తేదీతో మొదటి విడత అభయ హస్తం దరఖాస్తు స్వీకరణ ముగిసిందని మరో నాలుగు నెలలు తరువాత రెండో విడత మొదలవుతుందని ఆమె తెలిపారు. దరఖాస్తులు ఇవ్వనివారు అధైర్య పడవద్దని సంబంధిత అధికారులకు దరఖాస్తులు అందించవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పరిపాలన మొదలైందని పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందరికీ చేరుతాయని ఎమ్మెల్యే రాగమయి పునరుద్ఘటించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, తహసిల్దారు గంట ప్రతాప్, ఎంపీడీవో డి. శ్రీనివాసులు, జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, ఎంపీఓ వాల్మీకి కిషోర్, ఎస్సై జి.సూరజ్, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, నున్న రామకృష్ణ, మువ్వా అశోక్, సర్పంచ్ మువ్వా సరోజినీ, షేక్ కరిముల్లా, బొర్రా కోటేశ్వరరావు, మామిళ్ళ సత్యనారాయణ, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, గద్దె శ్రీను, మిట్టపల్లి కిరణ్ కుమార్, తాళ్ల పెంట గ్రామంలో బాపిరెడ్డి, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, గూడూరు మాధవరెడ్డి, అలుగోజు చిన్నస్వామి, పంది వెంకటేశ్వరరావు, మాలోత్ రాధాకృష్ణ, కాకా వెంకటేశ్వర్లు, వంగా దామోదర్ రావు, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, పసుమర్తి విశ్వనాద్, బానోతు భీమా, వేముల కృష్ణయ్య, శీలం వెంకటేశ్వరెడ్డి, గోదా చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంగనాయకమ్మ మృతి పట్ల సంతాపం ప్రకటించిన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం సూర్య బ్యూరో జనవరి 6:**

ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకులు కే.శ్రీనివాస్ మాతృమూర్తి రంగ నాయకమ్మ మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రకటించారు.శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు, తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రంగనాయకమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు వారు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# పేకాట స్థావరం పై పోలీసుల ఆకస్మిక దాడి

**- పోలీసుల అదుపులో ఐదు బైకులు, ఇద్దరు వ్యక్తులు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పేకాట స్థావరాలపై వియ్యం బంజర పోలీసులు దాడి చేసి పేకాట రాయుల్లని అదుపులోకి తీసుకున్నారు. పెనుబల్లి మండలం మండాల పాడు గ్రామ నివారులోని మందాకిని నర్సరీ వెనుకగల వాగు కట్టమీద పేకాట జూదం జరుగుతుందని పక్కా సమాచారంతో ఎస్సై జి. సూరజ్ సిబ్బందితో దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.4 వేలు నగదు, 52 పేక ముక్కలు, 5 ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్ తరలించారు. పోలీసుల దాడి సమయంలో మరికొందరు పేకాట రాయుళ్లు పరారు అవ్వగా వారికోసం గాలింపు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి మర్యాద చేపడుతున్నామని ఎస్సై జి. సూరజ్ తెలియజేశారు.

## ప్రజా పాలన

# కార్యక్రమాన్ని సందర్శించిన ట్రైని కలెక్టర్:

**- ముగిసిన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ**

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలో గత పది రోజుల నుండి జరుగుతున్న ప్రజా పాలన కార్యక్రమం శనివారంతో ముగిసింది. చివరిరోజున టిఎల్ పేట, ఏన్కూరు గ్రామాలలో ప్రజా పాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమాన్ని ట్రైని కలెక్టర్ మాయా%శీ%క్ సింగ్ పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత నెల 28నుంచి ఈనెల 6 వరకు 25 గ్రామపంచాయ తీలలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో మొత్తం 11,829 దరఖాస్తులు అధికారులకు అందాయి. మహాలక్ష్మి, ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్, చేయూత, రైతు భరోసా, తదితర పథకాలకు ప్రజలు దరఖాస్తులు పెట్టుకున్నారు. ప్రజాపాలన కార్యక్రమంప్ర శాంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి సంజయ్ కుమార్, తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు , ఎండిఓ తుమ్మలపల్లి కృష్ణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలికోన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఏన్కూర్ లోని బాలికోన్నత పాఠశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల కర్తవ్యాలను గుర్తు చేసుకున్నారు.10 వ తరగతి విద్యార్థినులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించిన తీరు ఆకట్టుకుంది. వీరికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. వీరిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె పాండురంగయ్య, ఉపాధ్యాయునులు చంద్రిక, సుభాషిణి, సత్యవతి, నిర్మల, లత, అన్నపూర్ణ,అనిత పాల్గొన్నారు.